డీ టూ సర్వ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

ఆర్కేపురం, మే 27 : రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని సినీ నటుడు విజయ భాస్కర్ అన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయభాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత వాల్లేపట్టించుకోని ఈ రోజుల్లో అనాథలు, మతిస్థిమితంలేని, మానసిక వికలాంగులను చేరదీసి వారికి సేవలు చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ప్రభుత్వం హాస్పిటల్స్ వద్ద రోగులకు సహాయంగా వచ్చే వారి కోసం రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ముందుకొచ్చి అన్నదానం చేయడం గొప్ప నిర్ణయమన్నారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్‌కు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ది శంకర్, రాజు, గాంధీ మిర్యాల, నాగ మోహన్, ప్రకాశ్, లక్ష్మీణ్ తదితరులు ఉన్నారు.

శానిటరీ నాప్‌కిన్ తయారీ

శంషాబాద్ రూరల్ శంషాబాద్‌లో శానిటరీ నాప్‌కిన్ తయారీ యూనిట్‌ను అమేజాన్ మద్దతుతో ప్రారంభించినట్లు అమేజాన్ ఇండియా కమ్యూనిటీ ఎంగేజ్‌మేంట్ లీడ్ మనీషా పాటిల్ తెలిపారు. సోమవారం చిన్న గోల్కొండలో యూనిట్ ప్రారంభం అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలను దృష్టిలో పెట్టుకొని వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం యూనిట్ ప్రారంభించామన్నారు. గంటకు 1200 ప్యాడ్లను తయారు చేస్తామని వివరించారు. మహిళలకు ఉపాధి కల్పించి వ్యాపారవేత్తలుగా తయారు చేశామన్నారు. మహిళ సంఘాలు, ఎన్‌జీవోల ద్వారా అవగాహన కల్పిస్తామని చెప్పారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

మన్సూరాబాద్, మే 27: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతో తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి జైపురికాలనీకి చెందిన అరవింద్‌కుమార్ వెన్నుముక సమస్యతో బాధపడుతూ ఇటీవల నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స కోసం చేరారు. అతడిని పరీక్షించిన వైద్యులు వెంటనే సర్జరీ చేయాలని తెలిపారు. సర్జరీకి అయ్యే ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న కుటుంబసభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయనిధి ద్వారా రూ. 1.50 లక్షలు మంజూరు చేయించారు. ఎల్వోసీ పత్రాన్ని సోమవారం తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఆయన అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిధి అండగా ఉంటుందన్నారు. బాధితుడి తల్లి ప్రసన్న రాణి, రాకేశ్ ఠాగూర్ పాల్గొన్నారు.



ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మౌలిక వసతులు కల్పించాలి

బండ్లగూడ,మే 27 :విద్యానగర్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి పదేండ్లు గడిచినప్పటికీ ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తాగునీరు, కరెంట్, డ్రైనేజీ, రోడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద కురువ దస్తగిరి, మెట్‌పల్లి ప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, రమేశ్, మహేందర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి

దన్నారంలో మాట్లాడుతున్న ఏడీఏ సుజాత

కందుకూరు, మే 27 : రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి విత్తుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ సుజాత సూచించారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడ, మీర్‌ఖాన్‌పేట్,దన్నారం,చిప్పలపల్లి,రాచులూరు, లేమూరు, గ్రామాల్లో విత్తనాల ఎంపికపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. దన్నారంలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్యతో కలిసి మాట్లాడుతూ నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నా షాపుల్లోనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన తర్వాత రశీదును తీసుకొని పంటలను కోసే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు. ప్రైవేట్ దుకాణాల్లో విత్తనాలను తీసుకోవద్దని కోరారు. నకిలీ విత్తనాలను విక్రయించే షాపులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో బస్తాలపై లాట్ నంబర్, కంపెనీ పేరు, ప్యాకింగ్ తేది తదితర విషయాలను సక్రమంగా ఉన్నాయా, లేవా అని చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, స్రుజన, అర్చన, శ్రీహరి, రాఘువేంద్ర చారి, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

దొంగతనానికి యత్నించిన జిమ్ ట్రైనర్ అరెస్ట్

మన్సూరాబాద్, మే 27: ఓ ఇంట్లో దొంగతనానికి యత్నించిన జిమ్ ట్రైనర్‌ను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ పరశురాం కథనం ప్రకారం.. నల్గొండ, శాంతి నగర్‌కు చెందిన షేక్ ఫరీద్ జిమ్ ట్రైనర్‌గా పని చేస్తున్నాడు. ప్రస్తుతం ఎల్బీనగర్, నాగోల్, బండ్లగూడలో నివాసముంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో బండ్లగూడ, బృందావన్ కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. ఇంతలో కాలనీలో నివాసముండే మహేందర్ ఇంట్లోకి వెళ్లి మెట్ల కింద తలదాచుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు షేక్ ఫరీద్‌ను పట్టుకుని నాగోల్ పోలీసులకు అప్పగించారు. షేక్ ఫరీద్ పొంతనలేని సమాధానాలు చెప్పాడు. దొంగతనం చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

కౌంటింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

ఎల్బీనగర్ , మే 27: మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ తెలిపారు. ఈ మేరకు కౌంటింగ్ పక్రియ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన అనంతరం పంకజ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ పక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయని అన్నారు. ఎన్నికల పక్రియను ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామని, ఎన్నికల కౌంటింగ్ పక్రియను కూడా విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కోసం కౌంటింగ్ సెంటర్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రస్తుతం ఈవీఎంలు సరూర్‌నగర్ కౌంటింగ్ సెంటర్‌లోని స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచామని, ఒకటి, రెండు రోజుల్లో కౌంటింగ్ సిబ్బందిని అన్ని విధాలుగా సమాయత్త పరిచి జూన్ 4న కౌంటింగ్ పక్రియను నిర్వహిస్తామన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మే 13న జరిగిన ఎన్నికల్లో మొత్తం 6,04,763 మంది ఓటర్లకు గాను 46.27 శాతంతో మొత్తం 2,79,795 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. వీరిలో పురుషులు 1,45,787 మంది కాగా, మహిళలు 1,33,977 మంది, ఇతరులు 31 మంది ఉన్నారని ఆమె వివరించారు.

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ

28 టేబుళ్లు .. 20 రౌండ్లు..

ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కోసం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రెండు హాళ్లను ఏర్పాటు చేస్తున్నామని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. ఒక్కో హాల్‌లో 14 టేబుళ్ల చొప్పున మొత్తం 28 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నామని, పోలైన ఓట్లను 20 రౌండ్లలో లెక్కించనున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ పక్రియను పకడ్బందీగా బందోబస్తు మధ్య ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తామన్నారు.

మత్స్య శాఖ సంఘం బలోపేతానికి కృషి చేయాలి

లేమూరులో మాట్లాడుతున్న శ్రీధర్ ముదిరాజ్, బాబురావు

కందుకూరు, మే 27 : మత్స్యశాఖ సంఘం బలోపేతానికి కృషి చేయాలని మత్స్యశాఖ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు డీల్లి శ్రీధర్ ముదిరాజ్, మండల గౌరవ అధ్యక్షుడు ఎడ్ల బాబురావు ముదిరాజ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని లేమూరులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మత్స్యశాఖ గ్రామ అధ్యక్షుడిగా జక్కుల క్రిష్ణ ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎడ్ల రాజశేఖర్ ముదిరాజ్, సభ్యులుగా బుట్టి సంజీవ ముదిరాజ్,బాషామోని కిరణ్ ముదిరాజ్,ఎడ్ల శివ ముదిరాజ్,యాస బాలక్రిష్ణ ముదిరాజ్, లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు సంఘటితంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల మహేందర్ , బాలక్రిష్ణ ముదిరాజ్, ఎడ్ల నారాయణ , యాదయ్య ముదిరాజ్, బుట్టి నర్సింహ , కృష్ణయ్య ముదిరాజ్,రామకృష్ణ కేశవులు, దేవేందర్, జక్కుల రాజు ముదిరాజ్ , త్రినాథ్ ముదిరాజ్, రవిచంద్ర మదిరాజ్, భిక్షపతి ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్, పాండు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్బీనగర్ , మే 27: చైతన్యపురి డివిజన్ న్యూ మారుతీనగర్ రోడ్‌నంబర్ 12లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ రంగ నర్సింహగుప్త అన్నారు. సోమవారం న్యూ మారుతీనగర్ రోడ్‌నంబర్ 12లో డ్రైనేజీ సమస్యలను తెలుసుకునేందుకు ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాము నిత్యం డ్రైనేజీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త మాట్లాడుతూ కాలనీలో పగిలిపోయిన డ్రైనేజీ లైన్ల స్థానంలో కొత్త పైప్‌లైన్ వేయాలని, మురుగునీరు ఇండ్లలోకి చేరకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవీందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సురేందర్, జవాన్ శ్రీకాంత్, నాయకులు శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యూ మారుతీనగర్‌లో డ్రైనేజీ సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహగుప్త

ఘనంగా బ్రహ్మోత్సవాలు

మైలార్‌దేవ్‌పల్లి, మే 27 : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ కాలనీ శ్రీవెంకన్న గుట్టలో కొలువుదీరిన శ్రీపద్మావతి గోదాస మేత శ్రీసాలాగ్రమ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 7వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ రెండో రోజు ఉదయం ఆరాధన, సేవాకాలం, గోష్టి, విష్వక్సేనారాధన, పుణ్యాహావాచనం, ద్వారతోరణ ధ్వజకుంభారాధన, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, సాయంత్రం ఆరాధన, సేవాకాలం, విష్ణుసహస్రనామ పారాయణం, పుణ్యాహవచనం, దేవతాహ్వానం, సాయంకాల నివేదన, శాత్తుమరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. మరో మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని కమిటీ సభ్యులు వెల్లడించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చంపాపేట, మే27: విద్యుత్ వైర్లకు అడ్డొస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కారణంగా మంగళవారం చంపాపేట విద్యుత్ సౌద పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చంపాపేట విద్యుత్ సౌద ఏఈ విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ పద్మానగర్ ఫీడర్ పరిధిలోని పద్మానగర్ కాలనీ, క్రాంతినగర్, న్యూ పద్మానగర్ కాలనీ, రాఘువేంద్రనగర్, నిర్మలానగర్, జ్యోతినగర్, కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజీలో మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 వరకు, 11కేవీ శ్రీనివాస్‌నగర్ ఫీడర్ పరిధిలో శ్రీనివాస్ నగర్ కాలనీ, శ్రీరాంనగర్ కాలనీ, తపవన్‌కాలనీ, గ్రీన్‌పార్క్ కాలనీ రోడ్డు నంబర్ 3, 6, 8, 9 సాయంత్రం 3.30 నుంచి 5గంటల వరకు, 11కేవీ అంజిరెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలోని అంజిరెడ్డి కాలనీ, ప్రెస్ కాలనీ, సాయిరాంనగర్ కాలనీ, న్యూ పద్మ నగర్ కాలనీ, కల్యాణి మోటర్స్, మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీ, ఉదయ్‌నగర్ కాలనీ, పవన్‌పురి కాలనీ, విష్ణుపురికాలనీల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వివరించారు.

ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో ..

సైదాబాద్: వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను విద్యుత్ మరమ్మతుల కోసం మంగళవారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జయనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, 11కేవీ పూర్ణోదయ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1. 30 గంటల వరకు, 11కేవీ ఆస్మాన్‌ఘడ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 వరకు, 11కేవీ తీగలగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, 11కేవీ శివాలయం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం12 గంటల నుంచి 1. 30 గంటల వరకు ,11కేవీ ఎంఆర్‌వో ఆఫీస్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు, 11కేవీ పీఅండ్‌టీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు,11కేవీ సాయి బాబా టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1. 30 గంటల వరకు, 11కేవీ కోదండ రామాలయం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ డబిర్‌పురా ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 11కేవీ మాతా కిడికీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1. 30 గంటల వరకు, 11కేవీ అజంపురా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

సీవరేజీ పనుల పరిశీలన

రామంతాపూర్ , మే 27 : చిలుకానగర్ డివిజ న్, సాయిరాం కాలనీలో సోమవారం సీవరేజీ పనులను కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నా ల గీతా ప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏజీఎం సత్యనారాయణ, నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కొక్కండ జగన్ , బాలు, శ్యామ్ పాల్గొన్నారు.

తలసీమియా వ్యాధిపై అవగాహన కలిగిఉండాలి

కేస్ స్టడీతో రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

మన్సూరాబాద్, మే 27: జన్యుపరంగా సంక్రమించే తలసీమియా వ్యాధి పై ప్రజలు అవగాహన కలిగిఉండాలని ఎల్బీనగర్ కామినేని దవాఖానకు చెందిన హెమటాలజి, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ సచిన్ జాదవ్ తెలిపారు. ఎల్బీనగర్ కామినేని దవాఖానలోని ఇందిరా ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తలసీమియా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కేస్ స్టడీలతో రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో అందుబాటులోకి తీసుకువచ్చిన తలసీమియా చికిత్స సమగ్ర క్లినిక్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ సచిన్ జాదవ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమించే తలసీమియా వ్యాధిపై ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో జన్యు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధితో విపరీతమైన అలసట, నీరసం, చర్మం పాలిపోవడం, ముఖం ఆకారంలో మార్పులు, ఎదుగుదల లేకపోవడం, పొట్ట వాపు, మూత్రం ముదురు రంగులో రావడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. కాబోయే వదూవరులిద్దరికి తలసీమియా పరీక్షలు కూడా చేయించాలన్నారు. ఇద్దరిలో ఏ ఒక్కరికి తలసీమియా లక్షణాలు ఉన్నా జన్యు కౌన్సెలింగ్ తీసుకోవడం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సింహ రావు, డాక్టర్ ఎంఆర్ఎం బాబు, డాక్టర్ నవ్యశ్రీ, డాక్టర్ కంచన్ ఎస్. చన్నవార్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సురేశ్ థామస్, డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

పనులను పరిశీలిస్తున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్

బండ్లగూడ, మే 27 : మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనంలో పనులను త్వరగా పూర్తి చేయాలని మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కమిషనర్ శరత్‌చంద్ర, పలువురు కార్పొరేటర్లతో కలిసి బండ్లగూడ జాగీర్ నూతన భవనాన్ని పరిశీలించారు. మేయర్ అధికారులతో నూతన భవనంలోని ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేయర్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈఈ యాదయ్య, ఏఈ రాజీవ్, కార్పొరేటర్లు అస్లాం బిన్ అబ్దుల్లా, అనిత వెంకటేశ్, నిఖిలా సంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్‌నాయక్, నాయకులు సంగారెడ్డి, గోపాల్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధుల కేటాయింపు

భరత్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, మే 27 : చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో జీహెచ్ఎంసీ యూజీడీ ఏఈ సంతోష్, ఇంజినీరింగ్ ఏఈ కీర్తితో కలిసి ఆమె పర్యటించి దెబ్బతిన్న సీవరేజ్ ఔట్‌లెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, భరత్‌నగర్ లో డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రభుగౌడ్, కృష్ణతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

రామంతాపూర్, మే 27 : హబ్సిగూడ డివిజన్, హరిజన బస్తీలో బీఆర్ఎస్ కార్యకర్త నర్సింగ్‌రావు తల్లి పోచమ్మ మృతి చెందగా.. బీఆర్ఎస్ నాయకులు కంచర్ల సోమిరెడ్డి, లక్ష్మీనారాయణ సోమవా రం ఆ కుటుంబా న్ని పరామర్శించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి మనవడికి ఆర్థిక సహాయం అందించారు.

కల్లు గీత సహకార సంఘం అధ్యక్షుడిగా శ్రీధర్‌గౌడ్

నూతన కార్యవర్గ సభ్యులు

మన్సూరాబాద్, మే 27: మన్సూరాబాద్‌లోని కల్లు విక్రయ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన్సూరాబాద్ కల్లు గీత సహకార సంఘం (టీసీఎస్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారి మహ్మద్ రఫీ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అధ్యక్షుడిగా పాతూరి శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా వెంకటస్వామి గౌడ్, డైరెక్టర్లుగా సాయిదాస్‌గౌడ్, సునీల్ గౌడ్, వసంత నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాతూరి శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి బాలరాజుగౌడ్, మల్లేశ్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, నాగరాజుగౌడ్, మహేందర్‌గౌడ్, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై చెత్త వేస్తే చర్యలు

ఆటో మొబైల్‌షాప్‌నకు జరిమానా విధిస్తున్న పారిశుధ్య సిబ్బంది

చర్లపల్లి, మే 27 : కాప్రా సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో నిబంధనలకు విరుద్ధంగా గ్యారేజీలను ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి ..చెత్తను పారవేస్తే తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, సర్కిల్ వైద్యాధికారి వెంకటరమణలు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని నార్త్ కమలానగర్‌లోని అంతర్గత రహదారిలో ద్విచక్రవాహనాల రిపేర్‌వల్ల రోడ్డుపైకి ఆయిల్ వస్తుండటంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఫిర్యాదు చేయడంతో సోమవారం అధికారులు సందర్శించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీవాసులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ సర్కిల్‌లో భాగస్వాములు కావాలని సూ చించారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల్లో చెత్త పారవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఈదురు గాలులు.. వర్ష బీభత్సం

ఓల్డ్ హయత్‌నగర్‌లో విరిగిన చెట్టును పరిశీలిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మే 27 : భారీ ఈదురు గాలులు, అకాల వర్షం కారణంగా ఆదివారం రాత్రి హయత్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. చెట్లు విరిగి పడ్డాయి. డివిజన్‌లోని శారదానగర్, ఓల్డ్ విలేజీ, కమలానగర్, ద్వారకామయినగర్ కాలనీల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. డీఆర్ఎఫ్ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి స్థానికులతో కలిసి ఘటనా స్థలాలను పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

శారదానగర్‌లో చెట్లు విరిగిపడి ఇంటి ప్రహరీ కూలిన దృశ్యం

డివిజన్ అభివృద్ధికి కృషి

రామంతాపూర్, మే 27 : రామంతాపూర్ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి తెలిపారు. సోమవారం డివిజన్ పరిధి లోని రాంశంకర్ నగర్‌లో సీవరేజ్ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన సీవరేజ్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే డివిజన్‌లో ఉన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. పలువురు స్థానికులు పాల్గొన్నారు.

రాంశంకర్‌నగర్‌లో సీవరేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి